# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం 25 నవంబర్ 2025




## చెక్ డాం ధ్వంసంపై విచారణ వేగవంతం

### హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి

**జమ్మికుంట, నవంబర్ 24 (నినాదం):** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని తనుగుల శంభునిపల్లి గ్రామాల మధ్య నిర్మించిన చెక్ డ్యామ్ శుక్రవారం రాత్రి ధ్వంసం కావడం జరిగిందని హుజురాబాద్ ఏసిపి మాధవి తెలిపారు. ఈ విషయంపై ఎస్సారెస్పీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పాలకుర్తి రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణ వేగవంతం చేయడం జరిగిందని తెలిపారు. స్టేట్ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకట్రాజ్యం ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం చెక్ డాం కూలిన స్థలంలో గల పగుళ్లను పరిశీలించడం తోపాటు దర్యాప్తు చేయడం చేస్తున్నామనిఏసీపి మాధవి తెలిపారు. స్థానికంగా ఉన్న ప్రజలు సౌండ్స్ వచ్చాయని తెలపడంతో ఆ కోణంలో కూడా విచారణ చేస్తున్నామని, చెక్ డాం నిర్మాణ సమయంలో ఇదే ప్రాంతంలో నాసిరకం పనుల వల్ల కూలినట్లు స్థానిక ప్రజలు తెలిపారని ఆమె పేర్కొన్నారు. స్టేట్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఇచ్చే నివేదిక ఆధారంగా దర్యాప్తు చేయడంతో పాటు అనుమానితులను సైతం అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నట్లు ఏసిపి మాధవి పేర్కొన్నారు. పూర్తి నివేదిక వచ్చిన తర్వాత వివరాలు వెల్లడిస్తానని ని ఆమె పేర్కొన్నారు. చెక్ డాం విధ్వంసం పై అన్ని కోణాలలో విచారణ జరుపుతున్నామని నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## మహిళల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### ఇల్లంతకుంట దేవాలయ కమిటీ చైర్మన్ ఎంగిలి రామారావు

### శ్రీరాముల పల్లె గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ

**జమ్మికుంట, నవంబర్ 24 (నినాదం):** ఇల్లంతకుంట మండలం లోని శ్రీరాములపల్లి గ్రామంలో ఇందిరా మహిళ శక్తి చీరలు పంపిని చేసిన మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు దేవస్థానం చైర్మెన్ రామారావు. ఈ సందర్బంగా రామారావు మాట్లాడుతూ ఎక్కడ మహిళలు గౌరవించ బడుతారో అక్కడ దేవతలు సైతం కొలువై ఉంటారని కోటి మంది మహిళలను కోటీశ్వర్లను చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పంలిఅని అన్నారు. మహిళలకు నాణ్యమైన చీరలను అందించాలనే ఉద్దేశముతో సీఎం.రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ఇందిరా మహిళాశక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం చైర్మన్ రామారావు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీలి కార్యక్రమంలో భాగంగా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకులి చీరల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పావలా వడ్డీకే రుణాలు,మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా పెట్రోల్ పంపులు, వడ్డీ లేని రుణాలు, అద్దె ఆర్టీసీ బస్సుల నిర్వహన, మహిళా శక్తి క్యాంటీన్ లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, పేదలకు తెల్ల రేషన్ కార్డులు , సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు సురేష్,మాజీ ఉప సర్పంచ్ రవి, కారోబార్ వీరన్న ఏపీఎం స్వామి, సీసీ జనార్దన్,%ఝ% లు లావణ్య,సుజాత గ్రామ మహిళా సంఘం సభ్యురాళ్లు తదితరులు పాల్గొన్నారు.



## రానున్న కార్పొరేషన్ ఎన్నికలకు కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి

### ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడు నాగళ్ళ దీపక్ చౌదరి

**ఖమ్మం, నవంబర్ 24(నినాదం):** రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో తమ సత్తా చాటేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని నూతన నగర పార్టీ అధ్యక్షుడు నాగళ్ళ దీపక్ చౌదరి అన్నారు. సోమవారం నగర పరిధిలోని 50 డివిజన్ అధ్యక్షుడు భీమారెడ్డి రమేష్ పుట్టినరోజు ను ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగల దీపక్ చౌదరి మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లో ఏ కార్యకర్తకు కష్టం వచ్చినా తాను ముందు ఉంటానని అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, యువ నాయకుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ ఆలోచనలకు అనుగుణంగా నగరంలో పార్టీ కృషి కోసం ప్రతి కార్యకర్త నడుం బిగించాలని అన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, పదవుల కోసం పైరవులు చేయవలసిన అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు రంగారావు,గురవర్తి శ్రీను,గోరెంట్ల రవి,మాదూరి పూర్ణచందరావు,55వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అజేక్షులు కాసినేని శ్రీనివాసరావు 52 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అజేక్షులు గడ్డం వెంటయ్యగారు 51 డివిజన కాంగ్రెస్ పార్టీ అజేక్షులు రామకృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉపేందర్ రెడ్డి, బేబీ రంజిత్, కన్నెకంటి శ్రీనివాస్ ,షేక్ ఇస్మాయిల్, ఉపేందర్, రాంచేంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు ప్రభుత్వ వాహనాలకేనా?



ప్రభుత్వ వాహనానికి నిబంధనల ప్రకారం మూడు వైపులా రిపీట్లతో బిగించిన నెంబర్ ప్లేట్



ప్రైవేటు వాహనానికి నిబంధనలకు విరుద్ధంగా ఒకే చోట రిబిట్లు బిగించకుండా కనిపించి కనిపించని నెంబర్ ప్లేట్





ఒకే నెంబర్ ప్లేట్ తో తిరుగుతున్న రెండు టూరిస్ట్ వాహనాలు

**నాగర్ కర్నూలు ప్రతినిధి నవంబర్ 24 (నినాదం):** నిబంధనలు ప్రభుత్వ వాహనాలకేనా ప్రైవేట్ వాహనాలకు వర్తించవా అంటూ నాగర్ కర్నూల్ జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రైవేటు వాహనదారులు మండిపడుతున్నారు. ఏదైనా ఘోర రోడ్డు ప్రమాదం జరిగితే ఆ సమయానికి హడావిడి చేసే ఆర్టీవో లు ఇతర అధికారులు మరి సాధారణ సమయంలో ఎందుకు స్పందించడం లేదు వాహనాల తనిఖీలు ఎందుకు చేపట్టడం లేదంటూ ప్రశ్నిస్తున్నారు. ఫిట్నెస్ లేని ఎన్నో వాహనాలు యథేచ్ఛగా తిరుగుతున్న పట్టించుకోనే నాధుడే కరువయ్యాడని ఫిట్నెస్ లేని వాహనాల వల్ల విద్యార్థుల ప్రాణాలు ప్రయాణికుల ప్రాణాలు గాల్లో కలిసిపోవాల్సిందేనా ప్రమాదం జరిగితే తప్ప స్పందించరా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు నెలకో రెండు నెలలకో నామమాత్రానికి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి చిన్నాచితకా వాహనాలకు ఫైన్లు వేసి చేతులు దులుపుకుంటున్నారే తప్ప ఒకే నెంబర్ ప్లేట్ తో నాలుగు టూరిస్ట్ వాహనాలు తిరుగుతున్నాయని పలు పత్రికల్లో వచ్చిన వాటిపై ఇప్పటికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే నాగర్ కర్నూల్ జిల్లా వాహనా ధికారి నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుందని ప్రైవేటు వాహనాలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నెంబర్ ప్లేట్ కు రీబిట్లు బికించాల్సి ఉన్న ఎందుకు బిగించడం లేదని వాహనం యొక్క ఫిట్నెస్ను పరీక్షించకపోవడం వల్లే ప్రమాదాలకు కారణం అవుతుందని వాహనదారులు వాపోతున్నారు. వరుస బస్సు ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ జిల్లాలో నేటికీ ఎక్కడ స్పెషల్ డ్రైవ్ నిర్వహించకపోవడం గమనర్హమని స్కూల్ బస్సులు ప్రైవేట్ వాహనాలు టూరిస్టులు లారీలు వంటి వాహనాలపై ఆర్టీవో అధికారులు ఇప్పటికైనా తనిఖీలు నిర్వహించి ఫిట్నెస్ ఇన్సూరెన్స్ లేని వాహనాలను గుర్తించి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు. స్లాట్ బుకింగ్ చేసుకొని రిజిస్ట్రేషన్ కు ఫిట్నెస్ కు వెళ్లే వాహన దారులు మధ్య వార్తలను ఆశ్రయించాల్సి వస్తుందని అధికారులే మధ్యవర్తులను నియమించారని వారిని కలవకుండా వెళితే ఏ ఒక్క పని కూడా జరగదని ఆర్టీవో కార్యాలయానికి వెళ్లిన పలువురు వాహన యజమానులు గుసగుసలాడుకుంటున్నారు. ఒక్కో పనికి ఒక్కో రేటు నిర్ణయించుకున్నారని వారు చెప్పినంత ఇచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు ఉన్నత అధికారులు స్పందించాలని జిల్లా వాసులు కోరుతున్నారు.

## విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు



### ధర్మపురి ఎస్ ఐ మహేష్

**ధర్మపురి ప్రతినిధి, ప్రతినిధి నవంబర్ 24 (నినాదం):** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలతో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు శాఖ పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నది. మందుబాబుల మత్తు వదిలిస్తున్నది. మద్యం తాగి వాహనాలు నడిపిన సందర్భాల్లోనే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతుండగా, తరచూ డ్రంకెన్ డ్రైవ్ చేపడుతూ మందు బాబుల దూకుడుకు కళ్లెం వేస్తున్నది. ఎక్కడా ఎలాంటి పైరవీలకు తావులేకుండా పోలీసు శాఖ కఠిన చర్యలకు ఉపక్రమిస్తున్నది. ఈ క్రమంలో ధర్మపురి శివారులో సోమవారం పోలీసులు తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణం అయితే చర్యలు తప్పవని ధర్మపురి ఎస్ ఐ మహేష్ తెలిపారు. ధర్మపురి – జగిత్యాల రహదారిపై తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ తరచు పట్టుబడితే లైసెన్స్ రద్దుకు సిఫార్సు చేస్తామని అన్నారు.




## ఆరు గ్యారెంటీల హామీలను వెంటనే అమలు చేయాలి

### సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) డిమాండ్.. జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా

**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 24 (నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) నిజామాబాద్ అర్బన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు, అర్బన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలతోపాటు అనేక వాగ్దానాలు ప్రకటించి అధికారంలోకి రాగానే అమలు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. కానీ రెండేళ్లయిన ఇచ్చిన హామీలు అమలు కావడం లేదన్నారు. ఇప్పటికైనా అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, నిర్మాణంలో వున్న వాటి బిల్లులను సకాలంలో అందించాలన్నారు. వికలాంగుల పెన్షన్ రూ.6 వేలకు, వృద్ధాప్య, వితంతువులకు, ఒంటరి మహిళలకు, బీడీ కార్మికులందరికి జీవన భృతి రూ.4 వేలకు పెంచాలన్నారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరికీ పెన్షన్లు మంజూరు చేయాలన్నారు. మహిళలకు నెలకు ఇస్తానన్న 2,500 రూ॥ల పెన్షన్ ఇవ్వాలన్నారు. ఆటో, వ్యవసాయ కార్మికులకు ఏడాదికి రూ.12వేలు ఇస్తానన్న హామీని నిలబెట్టుకోవాలన్నారు. తడిసిన వరి, మొక్కజొన్న, పత్తి, సోయతోపాటు అన్ని పంటలను కొనుగోలు చేయాలన్నారు. వరి పంటకు బోనస్ ను వెంటనే ఇవ్వాలన్నారు. ఉద్యోగ క్యాలెండర్ ప్రకటించి, వెంటనే నోటిఫికేషన్లు విడుదల చేయాలన్నారు. నిరుద్యోగులకు నెలకు 3 వేలివ్వాలన్నారు. వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరానికి 25 వేల నష్టపరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. అమెరికా నుంచి పత్తి దిగుమతులను వెంటనే నిలిపివేయాలన్నారు. ఫీజు రీఎంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నా అనంతరం అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఎం.నరేందర్, నిజామాబాద్, బోధన్ డివిజన్ కార్యదర్శులు ఎం.వెంకన్న, డి.రాజేశ్వర్ నగర కార్యదర్శి ఎం.సుధాకర్ జిల్లా నాయకులు కే.గంగాధర్, బి.మల్లేష్, బి.కిషన్ వివిధ సంఘాల నాయకులు సాయరెడ్డి, నాగమణి, సాయిబాబా, కిరణ్, రెహానా, అమూల్య, చరణ్, గంగాధర్, రమేష్, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

### హామీలు అందరూ ఇచ్చారు...

## నెరవేర్చింది మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వమే

### సొంతిల్లు ఇచ్చిన ప్రభుత్వానికి రుణపడి ఉంటాం

### 200 రూపాయల కూలీతో బతకడమే కష్టం

### ప్రణవ్ అన్న మీకు అండగా ఉంటాం... గండ్రపల్లిలో మహిళా భావోద్వేగ వ్యాఖ్యలు



**జమ్మికుంట, నవంబర్ 24 (నినాదం):** జమ్మికుంట మండలంలోని గండ్రపల్లి గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల నూతన గృహప్రవేశానికి హాజరైన నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్. ఇందిరమ్మ ఇండ్ల కు పైలెట్ ప్రాజెక్టుగా ఎంచుకున్న గండ్రపల్లి గ్రామంలో సోమవారం లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకొని గృహప్రవేశ కార్యక్రమానికి ప్రణవ్ బాబును ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రణవ బాబుకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో, గ్రామానికి చెందిన ఒక మహిళ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఎంతో మంది నాయకులు వచ్చి అనేక హామీలు ఇచ్చారని కానీ ఇచ్చిన హామీలు నెరవేర్చింది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వమే అని తెలిపింది. మేము 200 రూపాయలకు కూలి పనులకు వెళ్తామని 5 లక్షల రూపాయలతో ఇల్లు నిర్మించుకోవాలంటే మా జీవితకాలం కష్టపడిన సొంతింటి కల నిజమయ్యేది కాదని అన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తానని 10 సంవత్సరాలు మభ్యపెట్టిందని కనీసం మా పరిస్థితి అర్థం చేసుకోలేదని ఆ మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇంటి తో మా సొంతింటి కల నెరవేరిందని ఆమె ఆనందంతో తెలిపారు. ఉచిత కరెంటు ఇందిరమ్మ ఇల్లు ఉచిత బస్సు ప్రయాణం తో పాటు గ్యాస్ సబ్సిడీ అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి జీవిత కాలం రుణపడి ఉంటామని మా సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ మా అన్న లాగా మాకు సహకరిస్తున్న ప్రణవ్ అన్నకు కృతజ్ఞత పూర్వకంగా ఉంటామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపిస్తామని ఆమె తెలిపారు.

## కార్యకర్త నివాసానికి కేంద్రమంత్రి బండి సంజయ్



**జమ్మికుంట, నవంబర్ 24 (నినాదం):** కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వివిధ కార్యక్రమాల నిమిత్తం సోమవారం జమ్మికుంటకు వచ్చారు. అధికారిక కార్యక్రమాల అనంతరం బిజెపి కార్యకర్త దొంతరవేన రమేష్ యాదవ్ నివాసానికి వెళ్లి తేనీరు సేవించి వారి కుటుంబ సభ్యులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా రమేష్ యాదవ్ మాట్లాడుతూ, కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తమ నివాసానికి రావడం సంతోషంగా ఉండండి సామాన్య కార్యకర్త రమ్మని ఆహ్వానించగానే వచ్చినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బండి సంజయ్ రమేష్ కుటుంబ సభ్యులతో కలిసి ఫోటోలు దిగారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగా డి కృష్ణారెడ్డి ఆకుల రాజేందర్ కొలగాని రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్య, వైద్య రంగాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

### ఎంజెబిటి పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి నిధుల మంజూరు

### త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేయండి

### వైద్య రంగానికి మరిన్ని నిధులు తీసుకొస్తా..

### నియోజకవర్గం ఇంచార్జి ప్రణవ్



**జమ్మికుంట, నవంబర్ 24 (నినాదం):** హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో విద్య,వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని,రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కొన్ని నిధులు మంజూరు చేసిందని రానున్న రోజుల్లో మరిన్ని నిధులు తీసుకొచ్చి పూర్తి చేస్తామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సోమవారం రోజున హుజురాబాద్ పట్టణ పరిధిలోని కేసీక్యాంపులో గల మహాత్మా జ్యోతి భా పూలే పాఠశాలలో 30 లక్షలతో అదనపు తరగతుల నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగ విషయంలో సమస్యలు తన దృష్టికి రాగానే ఎస్డిఎఫ్ నిధుల నుండి కోటి రూపాయలు విడుదల చేశామని,విద్యార్థులకు కాస్మోటిక్స్ చార్జీలు పెంచమని,ప్రజా పాలనలో ఒక్కొక్కటిగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని,స్కిల్ నైపుణ్యం కోసం ఐటీఐ(ఏటిసి) మంజూరు చేపించమని అన్నారు.అలాగే వైద్య పరంగా హుజురాబాద్,జమ్మికుంట హాస్పిటల్స్ కు చెరో 15లక్షలు,30 లక్షల నిధులు మంజూరు చేపించామని,ఇంకా సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి కూడా కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



### మిక్కిలినేని కుటుంబాన్ని

## పరామర్శించిన టీఎన్జీవోస్ నాయకులు

**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 23 (నినాదం):** కాంగ్రెస్ నాయకుడు మిక్కిలినేని నరేందర్ తల్లి మిక్కిలినేని ప్రమీలా రాణి ఇటీవల మరణిం చగా, ఆమె దశదిన కర్మ సోమవారం ఖమ్మం లోని సీక్వెల్ రిసార్ట్సులో నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి టీఎన్జీ వోస్ ఖమ్మం జిల్లా నాయకు లు హాజరై ప్రమీలారాణి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివా ళులర్పించారు.అనంతరం 54వ డివిజన్ కార్పొరేటర్ మిక్కి లినేని మంజుల, నరేందర్ తో పాటు కుటుంబ సభ్యులను టీఎ న్జీవోస్ నాయకులు పరామర్శించి సంతా పాన్ని తెలియజేశారు.ఈ కార్యక్ర మంలో టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస రావు, తాళ్లూరి శ్రీకాంత్, జెడ్ఎ స్ జైపాల్, గంగవరపు బాల కృష్ణ, భూస చంద్రశేఖర్, కోనార్ హరి కృష్ణ, కోటపాటి రుక్మారావు, మోతు కూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మంగళవారం, తెలంగాణ
25 నవంబర్ 2025
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## అతివేగం ప్రమాదకరం



**మహాదేవపూర్ నవంబర్ 24, (నినాదం):** అతివేగం ప్రమాదకరమని రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలని మహాదేవపూర్ ఎస్ఐలు పవన్ కుమార్, సాయి శశాంక్ లు డ్రైవర్లకు సూచించారు. సోమవారం ఇసుక క్వారీల వద్ద లారీ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా, మద్యం సేవించి అతివేగంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని వారు డ్రైవర్లకు హెచ్చరించారు. తగినంత నిద్ర ఆరోగ్య నియమాలు పాటించి వాహనం నడపాలని నియమాలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## శ్రీనివాస కళ్యాణం మహోత్సవం ఆహ్వానం



**అల్వాల్, నవంబర్ 24 (నినాదం):** 26న జరిగే శ్రీనివాస కళ్యాణ మహోత్సవమున కు హాజరుకావాలని బ్యానర్ను ఆవిష్కరించిన ఆలయ ఈవో వీరేశం గచ్చిబౌలి స్టేడియంలో తిరుపతి వెంకటేశ్వర ఆలయ అర్చకులు అక్కడి ఉత్సవ విగ్రహాల తో కళ్యాణ మహోత్సవం చేయుటకు మహా భక్తి టీవీ నిర్వాహకులు వంశీకృష్ణ అన్ని ఏర్పాట్లు జరగాయని ఉచితంగానే ప్రవేశం ఉంటుందని అల్వాల్ మహా టీవీ రిపోర్టర్ సుక్క రవి తెలిపారు ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి వంశీ పంతులు నరేష్ సిబ్బంది పాల్గొన్నారు

## పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### కమిషనర్ శరత్ చంద్ర



**రాజేంద్రనగర్ నవంబర్ 24 ( నినాదం):** పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అందులో ఎలాంటి రాజీ పడొద్దని బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర సూచించారు. సోమవారం ఆయన నగర పాలక సంస్థ పరిధిలోని 17వ డివిజన్ ప్రశాంత్ నగర్ కాలనీలో సెంట్రల్ మిడియన్ పనులను పరిశీలించారు. సంబంధిత శాఖ అధికారులతో కలిసి జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను నిర్దేశించిన సమయంలోనే పనులుపూర్తి చేయాలని అన్నారు. ఎప్పటికప్పుడు నాణ్యతను పరిశీలించాలని తెలిపారు. ప్రాధాన్యత క్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అన్ని వార్డులను సమ ప్రాధాన్యం తో అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ యాదయ్య, ఏఈఈ రాజ్ కుమార్, టౌన్ ప్లానింగ్ అధికారి రాకేష్, పలువురు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## కోటిమంది మహిళలకు నాణ్యమైన చీరలు అందిస్తున్నాం

### శాసనసభ్యులు కాలె యాదయ్య, ఎలుగంటి మధుసూదన్ రెడ్డి



**చేవెళ్ల నవంబర్ 24 (నినాదం):** కోటి మంది మహిళలకు నాణ్యమైన చీరలను అందించడమే ప్రభుత్వ ధ్యేయమని శాసనసభ్యులు కాలె యాదయ్య యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం చేవెళ్ల నియోజకవర్గం లోని, శంకర్పల్లి మొయినాబాద్ షాబాద్ చేవెళ్ల నవాబుపేట్ మండల పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో, మహిళా ఉన్నతి- తెలంగాణ ప్రగతి, పేరిట డ్వాక్రా సంఘాల మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు. అనంతరం వివిధ గ్రామాలలో నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలోని కోటి మంది మహిళలకు నాణ్యమైన చీరలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు..

**సొంత ఇల్లు పేదోడికి ఆత్మ గౌరవం..**

పేద ప్రజలకు సొంత ఇల్లు ఉండటం వారి ఆత్మగౌరవానికి ప్రతీక అని సొంత ఇల్లు అనేది కేవలం నివాస స్థలం మాత్రమే కాకుండా, ఒక వ్యక్తికి స్థిరత్వాన్ని, భద్రతను, గౌరవాన్ని అందిస్తుందని నమ్ముతారు. తెలంగాణ ప్రభుత్వం "ఇందిరమ్మ ఇళ్లు" వంటి పథకాల ద్వారా ఈ కలను సాకారం చేయడానికి ప్రయత్నిస్తోందని, దీనివల్ల నిరుపేదలు ఆత్మగౌరవంతో జీవించగలరని అన్నారు..ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జనార్దన్ రెడ్డి, డిసిసి మాజీ ఉపాధ్యక్షులు నాగిరెడ్డి పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి గొనె ప్రతాపరెడ్డి షాబాద్ ఏఎంసీ, మార్కెట్ కమిటీ చైర్మన్, పీసరి సురేందర్ రెడ్డి, చేవెళ్ళ ఏఎంసీ చైర్మన్ పెంటయ్య గౌడ్ వైస్ చైర్మన్ బేగరి రాములు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ మధుసూదన్ గుప్తా షాబాద్ దర్శన్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, పడాల ప్రభాకర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్,ప్రజా ప్రతినిధులు, అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు, వివిధ మండలాల్లో ఎంపీడీవోలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రిపోర్టర్ల సంక్షేమమే యూనియన్ లక్ష్యం

**టియూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ**
**శుభం బంకెట్ హాల్లో ఘనంగా నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ వేడుకలు**



**కుత్బుల్లాపూర్, నవంబర్ 24 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన ప్రెస్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ వేడుకలు షాపూర్ నగర్ శుభం బంకెట్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టియూడబ్ల్యూజే - ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ ఆలీ ముఖ్య అతిధిగా హరయ్యారు. నూతనంగా ప్రెస్ టి యు డబ్ల్యూ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన గోలిపెల్లి దయాకర్ రెడ్డి ని, వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సాయిబాబా,రెడ్డెబోయిన మల్లేశ్ లను కార్యవర్గ సభ్యులను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడుతూ రిపోర్టర్ల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ పనిచేస్తుందని అన్నారు. జర్నలిస్టులకు కలుగుతున్న అన్ని కష్ట నష్టాల్లో యూనియన్ ప్రతి ఒక్క రిపోర్టర్ కు అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతి విలేఖరి కూడా సమాజం పట్ల భాద్యతగా పనిచేయాలని సూచించారు. అతి త్వరలోనే జరల్నిస్టులు శుభవార్త వింటారని తెలిపారు.జర్నలిస్టుల కోసం నిబద్ధతతో పనిచేస్తున్న యూనియన్ కేవలం టీయూడబ్ల్యూజే-ఐజేయూ అని పునరుద్ఘాటించారు. విలేఖర్ల పేర్లతో కొంత మంది బెదిరింపులకు పాల్పడుతూ రిపోర్టర్ల వృత్తికి మచ్చ తెస్తున్నారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. త్వరలోనే రిపోర్టర్లకు జర్నలిస్ట్ హెల్త్ కార్డు ద్వారా అన్ని ప్రైవేటు, కార్పోరేట్ ఆసుపత్రులలో నాణ్యమైన ఉచిత వైద్యం అందబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గోలిపెల్ల దయాకర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో 75 మంది సభ్యులుగా ఉన్న ఐజేయూ యూనియల్ ఈ రోజు 110 మంది సభ్యులతో అతి పెద్ద యూనియన్ గా పటిష్టంగా మారిందన్నారు. కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ నిర్మాణం మధ్యలోనే ఆగిందని దానిని అందరి సహాయ,సహాకారాలతో పూర్తి చేసి ఆతి త్వరలోనే పూర్తి చేస్తామని దిమా వ్యక్తం చేశారు. ప్రెస్ క్లబ్ నిర్మాణమే కమిటీ మొదటి ప్రాధాన్య అంశమని అన్నారు. కుత్బుల్లాపూర్ లో జర్నలిస్టులకు అనేక సమస్యలు ఉన్నాయని వాటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించుకుంటామని అన్నారు. మేడ్చల్ -మల్కాజ్ గిరి జిల్లా కమీటీ అధ్యక్షుడు గడ్డమీది బాల్ రాజ్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీని అభినందిస్తూ యూనియన్ సభ్యుల కోసం నిరంతంర పనిచేస్తున్న సంఘం తెలంగాణా వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అని అన్నారు. 70 మంది సభ్యుల నుండి 110 మంది సభ్యులకు పెరగడం అభినందనియని అన్నారు. జిల్లా రిపోర్టర్లకు జిల్లా కమిటీ ఎల్లప్పుడు అండా ఉంటుందని అన్నారు.అనంతరం ప్రెస్ క్లబ్ సభ్యులకు విరాహత్ ఆలీ చేతులు మీదుగా యూనియన్ సభ్యత్వ కార్డులను అందచేశారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు విరాహత్ ఆలీని ఘనంగా సన్మానించి ,మెమెంటో అందజేశారు. కార్యక్రమానికి అతిధిలుగా హజరైన రాష్ట్ర కోశాధికారి మోతే వెంకట్రాం రెడ్డి,జిల్లా కార్యధర్శి వెంకట్రాం రెడ్డి, నేషనల్ కౌన్సిల్ సభ్యులు నాగేంద్ర చారి లను కమిటీ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించి మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ప్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు జీ సితారామారావు, దేవెందర్ గుప్తా,కల్కిమూర్తి, వి సురేశ్ గౌడ్ ,శ్రీధర్ కార్యనిర్వాహక కార్యదర్శులు రణధీర్,శేషారెడ్డి, సంయుక్త కార్యదర్శులు జీ శ్రీనివాస్,ప్రవీణ్,ఎండీ అన్వర్,ఎల్లంపల్లి నర్సింహ్ములు,కోశాధికారి శివశర్మ, సంతోష్ యాదవ్,లక్ష్మణ్,లియాఖత్ ఆలీ,గ్రంధాలు, సంతోష్ ,నవీన్ రాజు,నాగబాబు, శ్రీనివాస్ సలహాదారులు గంటూర్ శేఖర్, నాగేంద్ర చారి ,కే వెంకట్,ముక్కర్ల లాలయ్య,గౌస్ మొయినుద్దిన్,సిరిగిరి శ్రీనివాస్, కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ సభ్యులందరూ పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ



**మల్హర్ నవంబర్ 24 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం మల్లారం గ్రామ పంచాయతిలో ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను పంపిణీ చేయడం జరిగింది ఇందులో కార్యదర్శి చేలకల రాజు, కారబరు శ్రీకాంత్,ఉపాధి హామీ పథకం తెలంగాణ రాష్ట్ర కౌన్సిలింగ్ మెంబర్ దండు రమేష్, సింగిల్ విండో చైర్మన్ ఇప్ప మొండయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా మెంబర్ రూపేష్ రావు,కాంగ్రెస్,యూత్ మండల్ అధ్యక్షులు గడ్డం క్రాంతి, గ్రామ శాఖ అధ్యక్షులు రాజు నాయక్, మహిళా గ్రామ అధ్యక్షురాలు గుగులోతు నిర్మల బలరాంనాయక్, ,మలహర్, సీనియర్ నాయకులు మేచినేని ఆగారావు, మాజీ ఎంపీటీసీ అవిరినేని ప్రకాష్ రావు, మాజీ వార్డు సభ్యులు మేకల రాజయ్య,మాజీ వార్డు సభ్యులు ఎల్ శ్రీధర్, మాజీ డైరెక్టర్ అవిర్నేని శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు డి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పి. రవీందర్, మాజీ సర్పంచ్ మురళి, రాజేశ్వరరావు, రేవల్లి లింగయ్య,బిల్లకంటి స్వామి రావు, నక్క బొందయ్య, గుగులోతు బలరాం నాయక్, ముంజం శంకర్, ఏనుగూరి రాజ సమ్మయ్య,సోషల్ మీడియా కన్వీనర్ లింగన్నపేట శేఖర్,మాదారపు రాజు సమ్మయ్య,సిహెచ్ నాగరాజ్,మరియు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రవి సాగర్,ఉపాధ్యక్షులు కటకం ప్రదీప్, చాట్లపెల్లి సురేష్, ప్రధాన కార్యదర్శి మేకల హరికృష్ణ,కార్యదర్శి మంత్రి దేవేందర్,తోట పవన్, రేవల్లి రత్నాకర్, మంత్రి రాజేష్,పల్నాటి శరత్, శ్రీధర్, కె కుమార్, మంత్రి లక్ష్మి ఎండి అఫ్రాజ్, మంత్రి సాగర్, కాశిపేట రాహుల్, సాయి, మంత్రి తరుణ్ , తరుణ్, సీ సీ లు, గ్రూప్ లీడర్స్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, గ్రామ పంచాయి, సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

## పేదల పాలిట వరం సీఎం రిలీఫ్ ఫండ్

- బాధితులకు చెక్కు అందజేసిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



**మహేశ్వరం, నవంబర్ 24 (నినాదం):** వెల్దండా మండలం:- తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేని విధంగా పేద మధ్య తరగతి కుటుంబాల ఆరోగ్య రక్షణ కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో తోడ్పాటునందిస్తుందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.. వెల్దండా మండలం అంకమోనీకుంట గ్రామానికి చెందిన సంజయ్ రెడ్డి %ూ/ా% శ్రీనివాస్ రెడ్డి గారి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం సోమవారం గోలి శ్రీనివాస్ రెడ్డి గారి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన 37,500/- రూపాయల చెక్కును అందించారు. కార్యక్రమంలో వెల్దండా మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్,కలకొండ మాజీ సర్పంచ్ పవన్ కుమార్,వెల్దండా మాజీ ఉప సర్పంచ్ నిరంజన్,తలకొండపల్లి పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ డైరెక్టర్ సుభాష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ముడిమ్యాల-మల్కాపూర్ రోడ్డు పనులు ప్రారంభం



**చేవెళ్ల, నవంబర్ 24 (నినాదం):** చేవెళ్ల మండల పరిధిలోని ముడిమ్యాల గ్రామం నుండి మల్కాపూర్ గ్రామం వరకు 3.70 కోట్లతో బీటి రోడ్డు పనులను పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి అధ్వర్యంలో రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గోనె ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. ప్రజల సౌకర్యార్థం కోసం గ్రామాలలో సిసి రోడ్లతోపాటు, భిటి రోడ్లను ఏర్పాటు,చేస్తున్నారని,కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు అనతి కాలంలోనే రాష్ట్రంలో అనేక సంక్షేమ ప్రభుత్వ పథకాలను ప్రవేశపెడుతుందని ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా,సన్న వడ్లకు బోనస్, 200 యూనిట్లకు ఉచిత కరెంటు, అర్హులందరికీ రేషన్ కార్డుల పంపిణీ, పది లక్షల ఆరోగ్య శ్రీ పథకాలను ప్రవేశపెట్టడమే కాకుండా అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.నియోజకవర్గ ప్రజల గ్రామ ప్రజల తరపునుండి సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

**ఇక ప్రయాణం సులభం..**

రోడ్డు నిర్మాణం వల్ల ప్రయాణాలు సులభతరం అవుతాయని, ముఖ్యంగా గ్రామీణ ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని, రైతులు స్కూల్ విద్యార్థులకు ప్రయాణం మెరుగవుతుందని, వర్షం వచ్చినప్పుడు బురద సమస్య తగ్గి, మండల కేంద్రాలకు, జిల్లా కేంద్రాలకు ప్రయాణాన్ని వేగవంతం చేస్తుందని అన్నారు. బీటీ రోడ్లు వేయడం వలన ప్రయాణం సురక్షితంగా వేగంగా ఉంటుందని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో అధికారులు డిఈ గణేష్ ఏ ఈ ప్రభాకర్ గ్రామ సెక్రటరీ పెద్దలు మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, గోనె హరికిషన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ బూర్ల సాయినాథ్, మైనారిటీ అధ్యక్షులు ఎండీ వాజీద్, గోనె సుదర్శన్ రెడ్డి, గోనె గోపాల్ రెడ్డి, గోనె గోవర్ధన్ రెడ్డి, గోనె జంగారెడ్డి, పడాల శ్రీనివాస్, గోనె దినేశ్ రెడ్డి మల్గాని సత్యం, యంజాల వినోద్, గౌలి కార్ సతీష్. ఊరడి రాజు, ఊరడి సతీష్, ఎండీ హనీఫ్, ఎండీ ఫహీమ్, ఎండీ సయిద్, ఎండీ ఖాజ మియా,ఎండీ హాఫిజ్, గౌడచర్ల బీరప్ప, గౌలికర్ దుర్గేష్, గౌడి చర్ల శ్రీనివాస్, గౌడిచర్ల మల్లేష్ ,మల్గాని మహేందర్, చాకలి గోపాల్, సూద రాములు, ఎండీ యూసఫ్, పిచ్చకుంట్ల లక్ష్మయ్య, ఎర్ర వల్లి రామచంద్రయ సంకెపల్లి సాయిలు, తెలుగు శ్రీనివాస్, గౌడిచర్ల మహేందర్, సంకెపల్లి శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు..

## డేంజర్ జోన్లో ఉన్న ఇండ్లకు నష్టపరిహారం ఇవ్వాలి



**మల్హర్, నవంబర్ 24 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రజావాణి లో భాగంగా కలెక్టర్ గారిని కలసి 500 మీటర్ల డేంజర్ జోన్ లో ఉన్న ఇండ్లు మరియు భూముల ను సేకరించి నష్టపరిహారం ఇచ్చుటకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. తేదీ: 12.11.2025 న తెలంగాణ రాష్ట్ర ఎనర్జీ డిపార్ట్మెంట్ చీఫ్ సెక్రటరీ శ్రీ నవీన్ మిట్టల్ , మరియు జెన్కో సి %డ% ఎండి, తాడిచెర్ల ఓపెన్ కాస్ట్ మైన్ కి వచ్చి డేంజర్ జోన్ లో ఉన్న ఇండ్లను ఓపెన్ కాస్ట్ వ్యూ పాయింట్ నుండి పరిశీలించి డేంజర్ జోన్ లో ఉన్న 1080 ఇండ్లకు నష్ట పరిహారం (ఆర్ అండ్ ఆర్) ప్యాకేజి మరియు ఇంటి స్థలం కలిపి ఒకేసారి లమ్సమ్ అమౌంట్ ఇవ్వుమని తెలిపినట్లు తెలిసినది. కానీ దానికి మేము నిర్వాసితులము 2008 సంవత్సరంలో ఇండ్లకు నంబర్స్ వేసి దాదాపుగా 15 సంవత్సరాలు కావస్తునందున చిన్నవారు పెద్దగా ఎదిగి పెళ్లి చేసుకొని స్వంతంగా ఇండ్లు కట్టుకొని వారు వేరే కుటుంబంగా జీవిస్తునారు కాబట్టి 1080 ఇండ్లకు బదులుగా 30% పెంచి 1500 ఇండ్లకు గాను నష్టపరిహారం ఇవ్వాలని లేనిపక్షంలో పూర్వం నుండి తాడిచెర్ల గ్రామంలో నివసిస్తున్న అందరికీ ఇండ్లకు భూమికి 2013 భూసేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని కోరడమైనది. బయటి గ్రామాల నుండి వచ్చి వారి లాభం కోసం దాదాపుగా 1300 ఇండ్ల దాక కట్టుకోవడం జరిగింది అట్టి ఇండ్లకు నష్టపరిహారం ఇవ్వమని మేము నిర్వాసితులము ప్రభుత్వాన్ని కోరడం లేదు వారిపైన ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకొన్న మాకు ఎలాంటి సంబంధం లేదు కానీ పూర్వం నుండి నివసిస్తున్న కుటుంబాలకు నష్టం జరగకుండా మాకు నష్టపరిహారం ఇవ్వాలి మరియు లోకల్ గా నివాసముంటున్న వారిది లిస్ట్ తయారుచేసి తాడిచెర్ల గ్రామ పంచాయతీ నందు తేదీ: 30/11/2025 లోపు ఇవ్వాలని కోరడం జరుగుతుంది లేనిపక్షంలో నిర్వాసితులమందరం ఒక్కటై డిసెంబరు 2025 మొదటి వారం నుండి ధర్నాలు చేస్తామని మరియు జెన్కో (%ఖుూా%,) చెల్పూర్.చిన్న బొగ్గు పెళ్లను కూడా రవాణా కాకుండా అడ్డుకుంటామని తెలపడం జరిగింది. ఏ ఎం ఆర్ యాజమాన్యం కూడా డేంజర్ జోన్ లో ఉన్న ఇండ్లు మరియు భూముల ను సేకరించి నష్టపరిహారం ఇప్పించుటకు ప్రభుత్వం తో సంప్రదింపులు చేసి నిర్వాసితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరడమైనది. ఇట్టి కార్యక్రమములో తాండ్ర మల్లేష్, తాడిచెర్ల ,కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహణ

**అల్వాల్, నవంబర్ 24( నినాదం):** గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 26 నవంబర్ 2025 న బాలికల జిల్లా పరిషత్ హై స్కూల్ ఓల్డ్ ఆల్వాల్ లో మధ్యాహ్నం 2 గంటలకురాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి జీ వి సూర్య కిరణ్ తెలిపారు. భారతదేశం యొక్క రాజ్యాంగం అమల్లోకి వచ్చి 76 సంవత్సరాలు పూర్తి చేసుకుని 77 వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు. అల్వాల్ మండల పరిధిలోని ఆరు హైస్కూల్లో పరిధిలో 8, 9, 10 తరగతుల విద్యార్థిని విద్యార్థులకు నవంబర్ 22 న "" భారత రాజ్యాంగం ప్రాథమిక హక్కులు "" అనే అంశం పైన వ్యాసరచన పోటీలను నిర్వహించారు. పోటీల్లో విజేతలకు 26 నవంబర్ 2025 న బహుమతులను ప్రధానం చేయనున్నామని గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి జీవీ సూర్యకిరణ్ వివరించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనమండలి సభ్యులు ప్రొఫెసర్ శ్రీ కోదండరాం గారు హాజరవుతారని గౌరవ అతిథులుగా ఐడిఏఎస్ మాజీ అధికారి PSN మూర్తి ,ఇంటర్నేషనల్ ఫోర్డ్ ఫెలో శ్రీ డాక్టర్ ఎన్ సిద్దోజీ రావు గద్దర్ ఫౌండేషన్ సభ్యులు మరియు కోశాధికారి సామ మల్లారెడ్డి గ , మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా విద్యాశాఖ అధికారిణి శ్రీమతి ఐ.విజయ కుమారి అల్వాల్ మండల విద్యాశాఖ అధికారి టి.మురళీకృష్ణ , మల్కాజ్గిరి మండల విద్యాశాఖ అధికారి జి మనోహర్ ,పాల్గొంటారని , కార్యక్రమ నిర్వాహకులుగా మల్కాజ్గిరి యుపిఎస్ ప్రధానోపాధ్యాయులు ఎస్ జాకబ్ మరియు సీనియర్ జర్నలిస్ట్ అస శ్రీరాములు లు వ్యవహరిస్తారని గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి సూర్యకిరణ్ తెలిపారు.


## పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం



**చేవెళ్ల నవంబర్ 24(నినాదం):** సీఎం రిలీఫ్ అండ్ చెక్కులను లబ్ది దారులు సద్వినియోగం చేసుకోవాలని మొయినాబాద్,మాజీ జెడ్పిటిసి కాలే శ్రీకాంత్, ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాపరెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్ తెలిపారు. సోమవారం చేవెళ్ల మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల మండల పరిధిలోని పలుగుట్ట గ్రామానికి చెందిన పీసరి నాగమణికి రూపాయలు 60, 000. సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఆర్థిక సాయం చెక్కును అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదోళ్ల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా సీఎం రిలీఫ్ ఫండ్ అని, పేదవాళ్లు అనారోగ్యాన బారిన పడినప్పుడు కార్పొరేట్ వైద్యానికి సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి మార్కెట్ వైస్ చైర్మన్ రాములు డైరెక్టర్లు పాండు యాదవ్ నరేందర్ మాజీ సర్పంచ్ ప్రభాకర్ చేవెళ్ల అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మహేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు..

## ప్రతిఒక్కరూ భక్తి భావంతో మెలగాలి

### మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**మహేశ్వరం, నవంబర్ 24( నినాదం):** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను కలిగి ఉండాలని భక్తి భావంతో మెలగాలని కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్, ఎల్ హెచ్ పి హెచ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ అన్నారు. సోమవారం కడ్తాల్ మండలంలోని మైసిగండి శివాలయంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇరుముడి కార్యక్రమానికి స్థానిక నాయకులతో కలిసి జైపాల్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దశరథ్ నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావంతో వెలిగినప్పుడే ధర్మం నిలబడుతుందని తెలిపారు. ధర్మాన్ని పాటించేవారు తప్పనిసరిగా భక్తి భావంతోనే మెలుగుతారని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జైపాల్ నాయక్ మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్ భిక్య నాయక్ మాజీ ఎంపిటిసి ప్రియా రమేష్ నాయకులు పాండు నాయక్ భిక్య నాయక్ రాజు జానియా జగన్ నాయక్ నాగార్జున అయ్యప్ప స్వాములు ఆంజనేయ స్వాములు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

# మహిళల ఆర్థిక అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

## మహిళ సంఘ సభ్యులకు చీరల పంపిణీ : ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**మల్యాల, నవంబర్ 24( నినాదం):** మహిళల ఆర్థిక అభివృద్ధి కి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని స్థానిక చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. సోమవారం మల్యాల మండల కేంద్రం మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కల్యాణ లక్ష్మి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులతో పాటు మహిళ స్వయం ఉపాధి సంఘ సభ్యులకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ గత ప్రభుత్వం మహిళా సంక్షేమం విస్మరించిందని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధి కొరకు అనేక కార్యక్రమాలు చేపట్టడంతో పాటు దీనిలో భాగంగా చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల 27 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు 27 లక్షల మూడువేల ఒక వంద 32 గల విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారు వసంత, ఎంపీడీవో స్వాతి, పార్టీ అధ్యక్షుడు దొంగ ఆనంద్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, నాయకులు వెల్మ లక్ష్మారెడ్డి, దారం ఆది రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా, మండల, అధ్యక్షులు ముత్యం శంకర్,శనిగరపు తిరుపతి, సింగిల్ విండో చైర్మన్లు ముత్యాల రామలింగారెడ్డి, చంద్రశేఖర్, చొప్పదండి నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జి నేరెళ్ల సతీష్ రెడ్డి ,వీరబత్తిని ప్రతాప్, అగంతపు వంశీ, ముత్యాల నరసింహారెడ్డి, కంచర్ల లక్ష్మాచారి, నులుగొండ సురేష్, తాళ్ల హరినాథ్ ,మారంపల్లి గంగాధర్, మిలిటరీ శ్రీను, ముద్దం శ్రీనివాస్, బండి రవి గౌడ్, కనకట్ల జలంధర్, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు భూములను ఆక్రమిస్తే అక్రమార్కుల పై కఠిన చర్యలే

### కబ్జాచెర నుండి 11 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడిన ఎమ్మార్వో



**జవహర్ నగర్, నవంబర్ 24 (నినాదం):** సర్కారు భూములను ఆక్రమిస్తే కబ్జాదారులపై పిడి యాక్ట్ కేసులు నమోదు చేస్తామని కాప్రా ఎమ్మార్వో బైరెడ్డి రాజేష్ హెచ్చరించారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ సర్వే నెంబర్లలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను కాప్రా తహసిల్దార్ రాజేష్ ఆద్వర్యంలో సోమవారం పరిశీలించి హద్దు రాళ్లను తొలగించి ప్రభుత్వ సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ నర్సరీకి కేటాయించిన స్థలంలో అక్రమ లేఔట్లు వేస్తూ అమాయక ప్రజలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్న అక్రమార్కులను వదిలిపెట్టబోమని దర్జాగా వ్యవసాయం చేస్తూ సర్కారు భూమిని అప్పనంగా కాజేద్దామని చూస్తున్నా వారిపై కఠిన చర్యలు తీసుకొని భూమిని స్వాధీనం చేసుకుంటామన్నారు. జవహర్ నగర్ లో ప్రభుత్వ భూములే ఉన్నాయని కబ్జా చేయాలని చూస్తే కటకటాలకు వెళ్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట

### 25 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

**కల్వకుర్తి, నవంబర్ 24 (నినాదం) :** మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు. కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఊర్కొండ మండలం రైతు వేదికలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళలకు అందజేస్తున్న యూనిఫామ్ చీరల పంపిణీ కార్యక్రమానికి జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటయ్య గౌడ్,ఎంపీడీవో కృష్ణయ్య, శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,దేవాలయం కమిటీ మెంబర్ దార బంగారయ్య, మాజీ సర్పంచ్ పర్వత్ రెడ్డి,నాయకులు రమేష్ నాయక్,మనోహర్ రెడ్డి,ఆరీఫ్,మహిళా సంఘాల నాయకులు, అధికారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రక్త దానం - ప్రాణదానం



**ధర్మపురి ప్రతినిధి, నినాదం:** రక్త దానం ప్రాణదానంతో సమానమని ఒక సారి ఇచ్చిన రక్త దానం వలన ముగ్గురి ప్రాణాలు కాపాడవచ్చునిధర్మపురి బిజెపి యువ నాయకులు నల్లవెల్లి సృజన్ రెడ్డి అన్నారు. జన్మదిన సందర్భంగా ధర్మపురి పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న పేషెంట్లకు పండ్ల పంపిణీ మరియు బ్లడ్ డొనేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రక్తదానంతో ఒనగూరే ప్రయోజనాలు ఎంతో విస్తృతమైనవని అన్నారు. రక్త దానం కేవలం గ్రహీతలకే కాదు.. దాతలకూ ఇది మేలు చేస్తుందని,రక్తదానంతో సొంత ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు ఆరోగ్యకరమైన, కరుణతో నిండిన సమాజానికి దోహదపడుతుందన్నారు. మరీ ముఖ్యంగా. అనవసర అపోహలు, సందేహాలను దరిచేరనీయొద్దని ప్రతి రక్తపు చుక్కా ముఖ్యమైఇతరులప్రాణాల్ని రక్షిస్తుందని తెలిపారు . బ్లడ్ డొనేషన్ కార్యక్రమంలో 50 మంది యువత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ,మండల అధ్యక్షులు కుమ్మరి తిరుపతి,గాజు భాస్కర్,జిల్లా కార్యదర్శి,బెజ్జరాపు లవన్, పట్టణ ప్రధాన కార్యదర్శి తిరుమందస్ సత్య నారాయణ, సుంకు మధు సుధాన్ ఠాగూర్ రాకేష్, అనందాస్ నవీన్,కళాకోట రాజు,శ్యామ్ రావు నాగులు కమెరా ప్రభాకర్, రంగు శ్రీధర్, ఉయ్యాల వెంకటేష్, సింగం శంకర్ ,బొమ్మకంటి పోషమల్లు, సిర్ప సంతోష్, కూరగాయల సంతోష్ ,మొగిలి మల్లేష్ , నీలం కేశవరెడ్డి, వెలుగొండ వెంకటేష్, పలువురు పాల్గొన్నారు

## సొంతిల్లు పేదోడికి ఆత్మగౌరవం: భీమ్ భరత్




**చేవెళ్ల నవంబర్ 24 (నినాదం):**తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు పథకాన్ని లబ్ధి దారులకు చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పామేన భీమ్ భరత్, నియామక పత్రం అందజేసి, నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. సోమవారం చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండల పరిధిలోని కేతిరెడ్డి ప సోమవారం చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండల పరిధిలోని కేతిరెడ్డి పల్లి గ్రామంలో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లా నీ యొక్క పత్రాన్ని అందజేసి, నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ సొంత ఇల్లు కట్టుకునేందుకు రూ.5 లక్షలు ఆర్థిక సాయం అందిస్తామన్నారు వచ్చే ఆర్థిక సంవత్సరానికి గానూ ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇండ్లను కేటాయించింది. సొంత జాగా ఉన్నవారికే ఇండ్లను కేటాయిస్తోంది ప్రభుత్వం. వచ్చే విడత నుంచి ఇంటి స్థలం లేని వారికి ప్లాట్ మంజూరు చేసి రూ.5 లక్షలతో ఇల్లు నిర్మించనుంది అని తెలియజేశారు. అంటే బీసీ, మైనార్టీ వర్గాలకు ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు సాయంగా అందిస్తుంటే, ఎస్సీ, ఎస్టీలకు మాత్రం రూ. 6 లక్షలు సాయం అందించనున్నట్లు తెలిపారు. అందుకే ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను మహిళ పేరు మీద మంజూరు చేయనున్నట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న మొయినాబాద్ మండలం అధ్యక్షులు మానయ్య మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ రెడ్డి , చేవెళ్ళ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి మాజీ ఎంపీటీసీ లు కేబుల్ రాజు గణేష్ గౌడ్ , విఠల్ యాదవ్ చిలుకూరు రాజు మాజీ ఆర్మీ కుమార్ ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగిటి మహేందర్ గూటికే రమేష్ రెడ్డిమోని యాదయ్య,అంతమొల్ల, రాములు అనిమోని కృష్ణ,నడిమింటి బుచ్చిరెడ్డి, అంకారమోని భాను కమ్మరి వెంకటయ్య , అనేమోని, మల్లేష్ ,దారెడ్డి నర్సింహారెడ్డి అంతమొల్ల సుధాకర్ ,ఎండి సయీద్ , ఎండీ మజీద్ ,ఎండీ షబ్బీర్ ,ఎండీ అజస్ ,పల్లె రవి అంతమొల్ల సందీప్ ,జంగిటి వంశీ ,కుమ్మరికుంట్ల భిక్షపతి కుమ్మరికుంట్ల సత్తయ్య ఇందిరమ్మ కమిటీ సభ్యులు జంగిటి మహేందర్ దారెడ్డి నర్సింహారెడ్డి కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన కళాశాల భవనానికి తాళం

### అద్దె డబ్బులు చెల్లించకపోవడం దారుణం - ఆగ్రహం వ్యక్తం చేసిన సిపిఎం పార్టీ నాయకులు

మంథని టౌన్ నవంబర్ 24(నినాదం):మంథనిలోని గిరిజన గురుకుల బాలికల కళాశాల భవనానికి గత 8 నెలలుగా అద్దె డబ్బులు ఇవ్వటం లేదని యజమాని కళాశాల కార్యాలయానికి తాళం వేయడం సోమవారం సంచలనం సృష్టించింది. సమాచారం అందుకున్న సిపిఎం పార్టీ నాయకులు కళాశాలను సందర్శించి రెవెన్యూ సిబ్బందితో కళాశాల సిబ్బంది, యజమానితో చర్చలు జరిపారు .ఈ సంద ర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ మంథనిలో విద్యావ్యవస్థ నిర్వీర్యం అవుతుందన్నారు దళితులు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాల హాస్టల్ విద్యార్థుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. ఏడు సంవత్సరాలుగా గిరిజన కళాశాల అద్దె భవనంలో కొనసాగుతుందని ఇది గిరిజన విద్యార్థుల దుస్థితికి నిదర్శన మన్నారు. 8 నెలలుగా అద్దె డబ్బులు యజమానికి ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. విద్యార్థులు సంవత్సర పరీక్షలకు సిద్ధమవుతున్న సమయంలో కళాశాల భవనానికి తాళాలు వేసి విద్యార్థులనుఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. విద్యార్థినులు రోడ్డుమీదికి వస్తే ప్రభుత్వ అధికారులే బాధ్యత వహించాలని, అద్దె డబ్బులు చెల్లింపు విషయంలో ఆర్సిఓ చేతివాటంప్రదర్శిస్తున్నాడని అనుకున్న పర్సంటేజ్ ప్రకారం మామూలు ఇవ్వకుంటే అద్దె డబ్బులు చెల్లించడం లేదని ఆర్సిఓ పనితీరు మార్చు కోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు స్పందించిప్రభుత్వం నుండి రావలసిన అద్దె డబ్బులు విడుదల చేయాలన్నారు. గిరిజన బాలికల కళాశాల భవనంతో పాటు ఇతర హాస్టళ్లకు పక్క భవనాలు మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎం నాయకులు మంథని లింగయ్య, బాబు రవి ఉన్నారు.

## పాఠశాలలో వంటగది ప్రారంభం



**చేవెళ్ల నవంబర్ 24 (నినాదం):** దాతల సహాయంతొ పాఠశాలలో వంటగదిని నిర్మించడం అభినందనీయమని ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ అన్నారు. సోమవారం షాబాద్ మండల పరిధిలోని నాగర్ గూడ గ్రామంలోని (ఎంపీపీ ఎస్) మండల పరిషత్ పాఠశాలలొ దాత తాళ్ల శ్రీనివాస్ గౌడ్ సొంత నిధులతో నిర్మించిన వంటగదిని ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, సర్ మాజీ సర్పంచ్ కృష్ణ గౌడ్ స్థానిక నాయకత్వంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి వంటగదిని నిర్మించడం అభినందనీయమని అన్నారు. అనంతరం తాళ్ళ శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ కృష్ణ గౌడ్ వెంకటేష్ శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కృష్ణ, ఉపాధ్యాయురాలు కవిత విద్యార్థులు పాల్గొన్నారు.

# రుక్మాపూర్‌లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ శిలాఫలక ఆవిష్కరణ

### చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

కరీంనగర్, నవంబర్ 24(నినాదం)రుక్మాపూర్‌లో నిర్మించబడుతున్న ప్రతిష్టాత్మక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు సంబంధించి స్థాపన శిలాఫలక ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం రోజున శోభాయమానంగా నిర్వహించారు.ఈ ఆధునిక విద్యాసంస్థ 200 కోట్ల వ్యయంతో, విస్తృతమైన 25 ఎకరాల భూమిపై, అంతర్జాతీయ ప్రమాణాల సదుపాయాలతో నిర్మాణం కానుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా,చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,అసిస్టెంట్ కలెక్టర్ లోకల్ బాడీస్ అశ్విని తానాజీ వకాడే,డిఈఓ శ్రీ రామ్ మొందయ్య మెయిల్ అధికారులు, ఇతర మేధావులు హాజరయ్యారు.ఈ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా రుక్మాపూర్ సైనిక్ స్కూల్ విద్యార్థులు అందించిన గార్డ్ ఆఫ్ ఆనర్ ఎంతో ప్రశంసనీయంగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం , ఈ మహత్తర విద్యాప్రాజెక్టును మంజూరు చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పాఠశాల స్థాపనతో గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్య అందుబాటులోకి వస్తుందని పేర్కొంటూ, చొప్పదండి నియోజకవర్గాన్ని విద్యా హబ్‌గా అభివృద్ధి చేయడం తన లక్ష్యం అని అన్నారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమములో భాగంగా చొప్పదండి మండల కేంద్రంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమము చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో జరుగగా ఇట్టి కార్యక్రమమునకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే హాజరై స్వయం సహాయక సంఘ సభ్య హిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అన్ని శాఖలు సమన్వ యంతో పనిచేసి నిర్మాణాన్ని నాణ్యతతో, సమయానికి పూర్తి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.




## మహిళా సంఘాలకు చీరల పంపిణీ



**మల్లాపూర్, నవంబర్ 24 (నినాదం) :** రాష్ట్రంలోని అక్కాచెల్లెళ్లకు రేవంతన్న కానుక పేరిట చేనేత చీరలను ఇందిరా మహిళా శక్తి పథకం ఇటీవల ప్రారంభించారు. అందులో భాగంగా మల్లాపూర్ మండలం కొత్త దాంరాజ్ పల్లి గ్రామంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బద్దం. రాధా సుధాకర్ రెడ్డి మహిళా సంఘాల మహిళలకు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆడబిడ్డలకు సారె పెట్టి, మహిళలను గౌరవిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వివో ప్రైనీ, మహిళా సంఘాల మహిళలు పాల్గొన్నారు


## పేదల పాలిట వరం సీఎం రిలీఫ్ ఫండ్

### రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



**కల్వకుర్తి, నవంబర్ 24 (నినాదం) :** పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం అని, పేద కుటుంబాలు వైద్యకోసం దరఖాస్తు చేసిన వెంటనే సీఎం నిధులు మంజూరు చేస్తున్నారని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం అంకమోనికుంట గ్రామానికి చెందిన సంజయ్ రెడ్డికి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ. 37,500 సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కును రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేద మధ్యతరగతి కుటుంబాల ఆరోగ్య రక్షణ కోసం ఎంతో సహాయ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, కలకొండ మాజీ సర్పంచ్ పవన్ కుమార్,వెల్దండ మాజీ ఉప సర్పంచ్ నిరంజన్,తలకొండపల్లి బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ సుభాష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు భక్తి భావంతో మెలగాలి : మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**కల్వకుర్తి, నవంబర్ 24 (నినాదం) :** సమాజంలోని ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను కలిగి, భక్తి భావంతో మెలగాలని కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం మైసిగండి శివాలయంలో సోమవారం మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇరుముడి కార్యక్రమానికి స్థానిక నాయకులతో కలిసి జైపాల్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావంతో మెలిగినప్పుడే ధర్మం నిలబడుతుందని తెలిపారు. ధర్మాన్ని పాటించేవారు తప్పనిసరిగా భక్తి భావంతోనే మెలుగుతారని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి హెచ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్, మాజీ ఎంపీపీ జైపాల్ నాయక్, మాజీ సర్పంచ్లు హరిచంద్ నాయక్, భిక్య నాయక్, మాజీ ఎంపిటిసి ప్రియా రమేష్, నాయకులు పాండు నాయక్, భిక్య నాయక్, రాజు, జానియా, జగన్ నాయక్, నాగార్జున, అయ్యప్ప స్వాములు ఆంజనేయ స్వాములు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మతులు చేపట్టిన మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్



**కల్వకుర్తి, నవంబర్ 24 (నినాదం) :** కల్వకుర్తి పట్టణ కేంద్రం నుంచి కుర్మిద్ద గ్రామానికి ఉన్న రోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు అధ్వానంగా మారడంతో కుర్మిద్ద గ్రామ ప్రజలు, బలరాం నగర్ కాలనీ వాసులు రోడ్డు గుంతలమాయమై రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవడంతో వెంటనే సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రోడ్డు మరమత్తులు పనులు చేపట్టాలని అదేశించారు. దీంతో సోమవారం కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ఎమ్మెల్యే సూచన మేరకు రోడ్డు మరమ్మతులు చేయించారు. కాలనీవాసులు, కుర్మిద్ద గ్రామ ప్రజలు ఎమ్మెల్యే గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు చిన్న రాంరెడ్డి, పాండురంగారెడ్డి, సుధాకర్, రంగయ్య, పెద్ద వెంకటయ్య, లింగం, ప్రసాద్, శ్రీను తదితరులు ఉన్నారు.

## కళ్యాడపు ఆగయ్య కుటుంబానికి సంతాపం

## తెలిపిన మున్నూరు కాపు కులస్థులు

**కరీంనగర్, నవంబర్ 24(నినాదం)**

మున్నూరు కాపు జిల్లా సంఘంలో మున్నూరు కాపు కులస్థులు క్రీస్తు శేషులు ఎన్టీఆర్ ఆగయ్య సంతాప సభ జరుపుకొని ఆయన జ్ఞాపకాలు కుల పెద్దలు కొనియాడారు. నవరస నట సౌరాభముదు ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో మచ్చలేని తెలుగుదేశం పార్టీ, నా దేశము, తెలుగుదేశం స్థాపించిన నుండి జెండా పట్టుకుని స్వర్గస్తుల అయ్యేవరకు కండువా వేసుకుని మా నుండి దూరమైన మీకు బాధగా సంతాపం తెలియజేయడం జరిగింది. మీరు కలలుగన్న స్థానానికి చేరుకోకపోయినా మీ పవిత్ర ఆత్మకు నారా చంద్రబాబునాయుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సినీ నటరాజకీయ రారాజు నందమూరి బాలకృష్ణ గ కరీంనగర్ లో ఉన్నటువంటి మున్నూరు కాపు ముద్దుబిడ్డలు అందరూ మీకు సంతాపం తెలియజేయడం జరిగినది, శోకసముద్రంలో జిల్లా మున్నూరు కాపు, నగర మున్నూరు కాపు మీ మనసులోని మాటలు కొనియాడారు. అన్న బొబ్బిలిపులిగా మీరు కొండవీటి సింహం లాగా 70 సంవత్సరాలు సుదీర్ఘ సేవలు పార్టీకి అందించినారు. కాపు సంఘానికి అందించిన మీ సేవలు మరువలేనిది ఎన్టీఆర్ ఆగయ్య కుటుంబానికి సంతాప సభ మల్లెల కుచ్చిన మందార మాలలు వలె మా యాదిలో జ్ఞాపకం ఉండిపోతారు ఎన్టీఆర్ ఆగయ్య అమర్ హే, అమర్ హై ఆగయ్య సంతాపం తెలిపారు. ఇట్టి కార్యక్రమం బొమ్మ శ్రీరామ చక్రవర్తి, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, జిల్లా అధ్యక్షులు బొమ్మ రాతి రాధాకృష్ణ, టైం పత్రిక అధినేత ఒంటెల కృష్ణ, కాపు వాడ అధ్యక్షులు బొమ్మ రాతి రామచంద్రం, కార్యదర్శి ఆకుల యాదయ్య, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన జిల్లా కార్యదర్శి రాష్ట్ర ఆది మల్లేశం పటేల్, కాశెట్టి శ్రీనివాస్ పటేల్, కోల సంపత్, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ ఏకే కుమార్, బండి ప్రశాంత్, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ ముప్పిడి బాలయ్య, డిష్ మధు, చింతల కిషన్, పసుల పటేల్, ఎన్టీఆర్ ఆగయ్య వియ్యంకుడు, అల్లుళ్ళు తదితరులు పాల్గొని సంతాపం తెలియజేసినారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మీ ఆది మల్లేశం పటేల్ కాపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

